# ఫార్మసీ పరీక్షల ఫలితాలలో ప్రతిష్టంభన

**జేఎన్‌టీయూ కాలేజీని వీడని సాఫ్ట్‌వేర్ సమస్యలు**

**సెమిస్టర్ పరీక్షలు ముగిసి 2 నెలలవుతున్నా విడుదల కాని ఫలితాలు**

**ఆందోళనలో ఫస్టియర్ విద్యార్థులు, తల్లిదండ్రులు**

హైదరాబాద్ సిటీ, జూన్ 21 (ఆంధ్రజ్యోతి): సాంకేతిక విద్యకు చిరునామాగా ఉన్న జేఎన్‌టీయూ కాలేజీని సాఫ్ట్‌వేర్ సమస్యలు వెంటాడుతున్నాయి. వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో నిష్ణాతులైన ఆచార్యులు, మెరికల్లాంటి విద్యార్థులు ఉన్నప్పటికీ, పరీక్షల విభాగానికి పట్టిన గ్రహణం మాత్రం తొలగడం లేదు. పరీక్షల విభాగంలో సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసేందుకు అవసరమైన నిధులను కేటాయించడంలో వర్సిటీ



ఉన్నతాధికారులు తాత్సారం చేయడం.. రిజల్ట్ ప్రాసెసింగ్‌లో పనిచేసే సిబ్బంది వేతనాలు చాలడం లేదంటూ విధులకు డుమ్మా కొట్టడంతో కొన్ని నెలలుగా ఫలితాల వెల్లడి ప్రక్రియ అస్తవ్యస్తంగా తయారైంది. క్యాంపస్ కళాశాలల్లోని ఫార్మసీ విభాగంలో గతేడాది అడ్మిషన్ పొందిన(ఫస్టియర్) విద్యార్థులకు మొదటి సెమిస్టర్ ఫలితాలు ఇంకా అందకపోవడం పట్ల అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. సెమిస్టర్ పరీక్షలు ముగిసి రెండు నెలలవుతున్నా ఫలితాల వెల్లడి గురించి పరీక్షల విభాగం అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

**తరగతులు ఆలస్యం..**

గతేడాది ఎప్‌సెట్ (బైపీసీ) అభ్యర్థులకు కౌన్సెలింగ్ ప్రక్రియ రెండు నెలలు ఆలస్యంగా మొదలవడంతో బీఫార్మసీ ఫస్టియర్ తరగతులు నవంబరులో ప్రారంభమయ్యాయి. వీరికి ఈ ఏడాది మార్చి నెలలో మొదటి సెమిస్టర్ పరీక్షలు నిర్వహించారు. ఒకవైపు ఇంజనీరింగ్ విద్యార్థుల కంటే తమకు సెమిస్టర్ తరగతులు ఆలస్యంగా ప్రారంభమయ్యాయని ఆవేదన

మిగతా 6వ పేజీలో..

## Keep up with latest tech, says TGCHE chief

Times News Network

**Hyderabad:** V Balakista Reddy, chairman of the Telangana State Council of Higher Education, on Saturday said that students must equip themselves with the latest technology to have a successful career.

Speaking at an awareness programme about admission to engineering colleges for TG EAPCET students at JNTU Hyderabad, he said: "Whatever course you take, make sure you don't ignore technology." According to Reddy, technological change in the 21st century has been dynamic, especially since the advent of artificial intelligence.

"I use two buzzwords to describe the digital age we are currently living in: NET and A-Z technology. The first stands for new and emerging technology while the second means that there is a new technological innovation for every letter of the alphabet: A for artificial intelligence, B for bitcoin, C for cryptocurrency and so on," Balakista Reddy said. Out of all the technologies, he said that AI was going to have the greatest impact.

"Artificial intelligence is everywhere, and as a country with the largest youth population in the world, we have a chance to make a difference if we keep up with the latest technology," he said. As well as talking about the importance of AI, the chairman encouraged students to consider engineering courses other than computer science.

# పీహెచ్‌డీ దరఖాస్తులకు గడువు పొడిగింపు

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూలో పీహెచ్‌డీ దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగించినట్లు ప్రవేశాల విభాగం డైరెక్టర్ డాక్టర్ బి.బాలునాయక్ శనివారం తెలిపారు. అపరాధ రుసుముతో ఈ నెల 20తో గడువు ముగియగా ఇప్పటి వరకు 1,215 దరఖాస్తులు వచ్చాయన్నారు. మరింత మందికి అవకాశం కల్పించాలనే ఉద్దేశంతోపాటు విద్యార్థి నేతల వినతి మేరకు గడువును ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పార్ట్‌టైం, ఫుల్‌టైం, జేఎన్‌టీయూతో ఎంవోయూ ఉన్న పరిశ్రమల్లో పనిచేసే ఉద్యోగులకు పీహెచ్‌డీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వివరించారు.

## నలుగురికి ఉపాధి కల్పించేలా ఎదగాలి



జ్యోతి వెలిగిస్తున్న ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి. చిత్రంలో కె.వెంకటేశ్వరరావు, విజయ్, పురుషోత్తం, మహమూద్, కిషన్‌రెడ్డి, జి.వి.నరసింహారెడ్డి, శ్రీరాం వెంకటేష్

ఈనాడు డిజిటల్, హైదరాబాద్, కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు నలుగురికి ఉద్యోగాలు కల్పించేలా తయారవ్వాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి సూచించారు. జేఎన్‌టీయూహెచ్‌లో శనివారం టీజీసీహెచ్‌ఈ (తెలంగాణ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్), జేఎన్‌టీయూహెచ్, యూసీఈఎస్‌టీహెచ్ (యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ హైదరాబాద్) సంయుక్తంగా టీజీఈఏపీసెట్-2025పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రపంచం ఇప్పుడు కృత్రిమ మేధ, ఆటోమేషన్, డ్రోన్ వంటి సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందుతుందని విద్యార్థులు వాటిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కంప్యూటర్ సైన్స్‌లో ఎక్కువ మంది చేరి తక్కువ ఉద్యోగాలు సాధిస్తున్నారన్నారు. విద్యార్థులు కోర్ ఇంజినీరింగ్ విభాగాల వైపు కూడా దృష్టి సారించాలని తెలిపారు. ఉపకులపతి టి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. టీజీఈఏపీసెట్ 2025 వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు నూతన సాంకేతిక పరిణామాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. రెక్టార్ కె.విజయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కోర్ విభాగాల ప్రాధాన్యాన్ని గుర్తించాలన్నారు. జేఎన్టీయూహెచ్ రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వరరావు, టీజీసీహెచ్‌ఈ కార్యదర్శి శ్రీరాం వెంకటేష్, జేఎన్‌టీయూహెచ్-యూసీఈఎస్‌టీహెచ్ ప్రిన్సిపల్ జి.వి.నరసింహారెడ్డి, తెలంగాణ ఈఏపీసెట్ 2025 క్యాంప్ ఆఫీసర్ బి.శ్రీనివాసరావులు విద్యార్థులు, తల్లిదండ్రుల సందేహాలను నివృత్తి చేశారు.

## ఫార్మసీ పరీక్షల ఫలితాలలో ప్రతిష్టంభన

(5వ పేజీ తరువాయి)

చెందుతున్న ఫార్మసీ విద్యార్థులకు, పరీక్షా ఫలితాల విడుదలలో ఏర్పడిన జాప్యం మరింత ఆందోళనకు గురిచేస్తోంది. గతేడాది నుంచే జేఎన్‌టీయూ క్యాంపస్ కళాశాలలో బీఫార్మసీ కోర్సును ప్రారంభించిన అధికారులు, పరీక్షల విభాగంలో ఫార్మసీ ఫలితాల వెల్లడికి అవసరమైన విధంగా సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేయించకపోవడం విడ్డూరంగా ఉందని విద్యార్థులు తల్లిదండ్రులు అంటున్నారు. కీలకమైన పరీక్షల విభాగాన్ని పర్యవేక్షించే వైస్ ప్రిన్సిపాల్ విదేశీ పర్యటనకు వెళ్లడం కూడా సెమిస్టర్ ఫలితాల వెల్లడిలో జాప్యానికి మరొక కారణంగా చెబుతున్నారు.

### గ్రేడింగ్ ఇచ్చే పద్ధతిలో మార్పు

జేఎన్‌టీయూ కళాశాలల్లో ఇంజనీరింగ్, ఫార్మసీ పరీక్షల ఫలితాల వెల్లడికి, గ్రేడింగ్ విధానంలో వ్యత్యాసం ఉండడమే జాప్యానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. క్యాంపస్ కళాశాలలో కేవలం ఇంజనీరింగ్ పరీక్షలకు అనుకూలమైన సాఫ్ట్‌వేర్ మాత్రమే ఉండగా, ఫార్మసీ ఫలితాల వెల్లడికి అవసరమైన విధంగా సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేయలేదు. దీంతో ఫార్మసీ విద్యార్థులకు మొదటి సెమిస్టర్ ఫలితాలు వెల్లడిలో జాప్యం నెలకొందని ఆ విభాగం ఆచార్యులు చెబుతున్నారు.

### ఫలితాల విడుదలలో జాప్యం వాస్తవమే : ప్రిన్సిపాల్

ఫార్మసీ ఫస్టియర్ ఫలితాల విడుదలలో జాప్యంపై కళాశాల ప్రిన్సిపాల్ జి.వి.నర్సింహారెడ్డిని 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరింది. అయితే ఫలితాల విడుదలలో జాప్యం నెలకొన్న మాట వాస్తవమేనని ఆయన తెలిపారు. గ్రేడింగ్ పద్ధతిలో వ్యత్యాసం కారణంగా తమవద్ద ఉన్న సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయాల్సి ఉందన్నారు. సాఫ్ట్‌వేర్ అప్‌డేషన్ పూర్తయ్యాక వీలైనంత త్వరగా ఫలితాలను విడుదల చేస్తామన్నారు.

## బొగ్గుగని వ్యర్థాలు విలువైనవి

**● జేఎన్‌టీయూ సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ పద్మావతి**

**హైదరాబాద్ సిటీ, జూన్ 21 (ఆంధ్రజ్యోతి):** నిర్మాణ రంగంలో బ్యాక్ ఫిల్లింగ్ కోసం బొగ్గుగని వ్యర్థాలను ఉపయోగించడం ద్వారా, వాటిని విలువైన వనరులుగా మార్చుకోవచ్చని జేఎన్‌టీయూ సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ ఎం.పద్మావతి స్పష్టం చేశారు. 'ఎన్విరాన్‌మెంటల్ జియోటెక్నాలజీ, రీసైకిల్డ్ వేస్ట్ మెటీరియల్స్ అండ్ సస్టెయినబుల్ ఎనర్జీ' అంశంపై స్పెయిన్‌లో ఇటీవల జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆమె పాల్గొని పేపర్ ప్రెజెంటేషన్ చేశారు. స్పెయిన్ నుంచి శనివారం జేఎన్‌టీయూకు చేరుకున్న ప్రొఫెసర్ పద్మావతి ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. అంతర్జాతీయ సదస్సులో తన అనుభవాలను వివరించారు. బొగ్గుగని వ్యర్థాలతో నిర్మాణ వ్యయం కూడా ఆదా అవుతుందని స్పష్టం చేశారు. నిర్మాణ సామగ్రి మరింత బలాన్ని, మన్నికను పెంచుతాయన్నారు. ఇదే సదస్సుకు బెంగళూరులోని ఐఐఎస్సీ నుంచి ప్రొఫెసర్ గాలి మాధవీలత (చీనాబ్ వంతెన డిజైనర్) కూడా హాజరయ్యారు.



**జేఎన్‌టీయూలో పాల్గొన్న వీసీ కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు**

## జేఎన్‌టీయూలో పీహెచ్‌డీ ప్రవేశాల దరఖాస్తు గడువు పొడిగింపు

బాలానగర్: జేఎన్‌టీయూలో పీహెచ్‌డీ అడ్మిషన్స్‌కు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 30వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ బాలునాయక్ శనివారం తెలిపారు. పలువురు అభ్యర్థుల కోరిక మేరకు ఉపకులపతి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఇప్పటి వరకు 1215 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. పెంచిన గడువును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



జేఎన్‌టీయూ ఇండోర్ స్టేడియంలో ...

# 'కోర్'కూ మంచి అవకాశాలు

- విద్యార్థులు వాస్తవ పరిస్థితిని గమనించాలి
- సంప్రదాయ కోర్సులతో ఆధునిక సాంకేతికత మేళవింపు
- ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌పై జేఎన్‌టీయూహెచ్‌లో అవగాహన కార్యక్రమం

సాక్షి, హైదరాబాద్: వేలం వెర్రిగా ఎమర్జింగ్ కోర్సుల వైపు పరుగులు పెట్టే విద్యార్థులు మార్కెట్‌లో వాస్తవ పరిస్థితిని ఒక్కసారి గమనించాలని విద్యారంగ నిపుణులు సూచిస్తున్నారు. సంప్రదాయ ఇంజనీరింగ్ కోర్సుల స్వరూపం మారుతోందని, భవిష్యత్‌లో వీటికి మంచి ఉపాధి అవకాశాలుంటాయని స్పష్టం చేస్తున్నారు. హైదరాబాద్ జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్‌టీయూహెచ్) నేతృత్వంలో 'టీఎస్ ఈఏపీసెట్-2025' అవగాహన సదస్సు శనివారం హైదరాబాద్‌లో జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌పై అధికారులు అవగాహన కల్పించారు. ఎక్కువ మంది కంప్యూటర్ కోర్సులే చేయడం, అందులో నైపుణ్యం కొరవడటం, ఉద్యోగాల్లో తీవ్రమైన పోటీ.. ఇలాంటి సమస్యలను పరిగణనలోనికి తీసుకోవాలని సూచించారు.

**ఆప్షన్లు ఇచ్చే ముందే ఆలోచించాలి**

కౌన్సెలింగ్‌కు ఆప్షన్లు ఇచ్చే ముందే ప్రతి విద్యార్థి ఇంజనీరింగ్ బ్రాంచీలపై అధ్యయనం చేయాలని జేఎన్‌టీయూహెచ్ వీసీ ప్రొఫెసర్ టీ.కిషన్‌కుమార్ రెడ్డి సూచించారు. నూతన సాంకేతిక పరిణామాలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, ఏఐ, వివిధ పరిశ్రమల్లో వస్తున్న మార్పులను గుర్తించాలని, కోర్ గ్రూపుల్లో చేరినా ఏఐ వంటి సమ్మిళిత ఉద్యోగాలు సాధించే వీలుందని తెలిపారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వి.బాలకిష్టారెడ్డి, టీ. కిషన్‌కుమార్‌రెడ్డి తదితరులు

**మార్పులను తెలుసుకోండి**

కంప్యూటర్ గ్రూపులకే కాకుండా కోర్ గ్రూపులకూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో డిమాండ్ పెరుగుతోందని జేఎన్‌టీయూహెచ్ రెక్టార్ డాక్టర్ కె.విజయకుమార్ రెడ్డి చెప్పారు. సివిల్, మెకానికల్, ఈఈఈ బ్రాంచీల్లోనూ ఏఐ టెక్నాలజీ బోధన ప్రణాళిక అందుబాటులోకి వచ్చిందని, కోర్సుల నిర్వహణ పూర్తిగా మారిందని తెలిపారు. ఈసీఈ, సీఎస్ఈ, బయోటెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్, కెమికల్ ఇంజనీరింగ్ బ్రాంచీలకు కూడా మంచి భవిష్యత్ ఉందని వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వరరావు చెప్పారు.

**లోతుగా ఆలోచించాలి: ఉన్నత విద్యా మండలి ఛైర్మన్**

'నౌకాశ్రయ రంగంలోకి భారీ పెట్టుబడులు వస్తున్నాయి. ఈ రంగంలో 20 లక్షల ఉద్యోగాలకు అవకాశం ఉంది. మన దేశంలో 800 విమానాలు, 100 కొత్త విమానాశ్రయాలు వచ్చే వీలుంది. కానీ సంబంధిత కోర్సులను విద్యార్థులు విస్మరిస్తున్నారు. కంప్యూటర్ సైన్స్ కోర్సుల్లో ఎక్కువ ప్రవేశాలు, తక్కువ ఉపాధి అవకాశాలు ఉంటున్నాయి. లోతైన ఆలోచన ధోరణి కొరవడటమే ఈ పరిస్థితి కారణం..' అని ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి చెప్పారు. ఉద్యోగాల కోసం వెతుక్కోవడం కాకుండా.. ఉద్యోగాలు తెచ్చే నైపుణ్యం గురించి యువత ఆలోచించాలని సూచించారు. ఇప్పుడు అన్ని బ్రాంచీలూ సమానమేనని, కేవలం కంప్యూటర్ కోర్సుల వైపే యువత పరుగులు పెట్టడం అవగాహన రాహిత్యమని ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ పేర్కొన్నారు.